GVMC E-Newsletter



# GVMC e-Newsletter

*A Monthly e - News letter of Greater Visakhapatnam Municipal Corporation*
*- January 2018*



**Honorable Minister of MAUD reviewing with MLA's and officials of GVMC at Conference Hall.**



**Honorable Minister For MAUD Dr P.Narayana Expessing satisfaction on Solar roof & Wall Paintings At Gvmc.**



<ins>***MP Dr K Haribabu felicitating Canara  bank officials who exeeds their performance in Mudra loans.***</ins>

<ins>ముద్రా ఋణాలను మరింత మంది అర్హులకు మంజూరు చేయండి</ins>

- విశాఖ పార్లమెంటు సభ్యులు డా.కె.హరిబాబు

- ప్రధానమంత్రి ముద్రా యోజన పై బ్యాంకర్లతో సమీక్ష
- ముద్రా శిశు రుణాల మంజూరుకు ప్రాధాన్యత నివ్వండి
- జనవరి 3వ వారంలో బ్యాంక్ కంట్రోలర్స్‌తో సమావేశం

- ముద్రారుణాలలో శిశు, కిశోర్, తరుణ్ రుణాలలో సమాన్య స్ట్రీట్ వెండర్స్ కు శిశు రుణాల క్రింద మంజూరు చేసి ఆదుకోవాలని బ్యాంకర్స్‌తో విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు డా.కె.హరిబాబు పిలుపునిచ్చారు. కాన్ఫరెన్స్ హాలులో యుసిడి ప్రాజెక్టు అధికారులు, వివిధ బ్యాంకుల కోఆర్డినేటర్స్‌తో శనివారం సమీక్షించారు. జివియంసి యుసిడి విభాగం ఇప్పటికే 10 వేల మంది స్ట్రీట్ వెండర్స్ ను గుర్తించాయని వారిలో అవసరమైన వారి దరఖాస్తులను పరిశీలించి రుణాలను మంజూరు చేయాలని హితవు పలికారు. ఒక్కో బ్యాంక్ 20 మందికి రుణ సౌకర్యం కల్పిస్తే వారి జీవితాలలో ఎంతో మార్పు వస్తుందని అభిప్రాయపడ్డారు. సమాచార లోపం వలన కొన్ని బ్యాంకుల కంట్రోలింగ్ ఆఫీసర్స్ హాజరు కాకపోవడంతో వారికి పోన్‌చేసి విషయం కనుగొన్నారు. జనవరి మూడవ వారంలో అన్ని బ్యాంకుల కంట్రోలర్స్‌తో సమావేశం నిర్వహించి ముద్రా రుణాలపై సమీక్షించనున్నట్లు వెల్లడించారు. ఏ.ఎల్.డి.యం.జె.ఎల్.ఎన్.మూర్తి , సిడ్ బి అధికారి ముద్రా నోడల్ అధికారి శ్రీనివాస్‌లు అందరికి సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. జివియంసి పరిధిలో 1081 దరఖాస్తులు పంపించగా 661 మందికి బ్యాంకర్లు రుణాలు అందజేసినట్లు జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు.

అనంతరం ఉత్తమ ప్రతిభ కనపరిచిన కెనరాబ్యాంక్ అధికారులను సన్మానించారు. కార్యక్రమంలో పి.విష్ణుకుమార్ రాజు, యుసిడి పిడి డి.శ్రీనివాసన్, అందరు బ్యాంకర్లు, ఏపిడిలు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ సిటీ పనులు సత్వరం నిర్వహించండి

**- కమిషనర్ హరినారాయణన్**

- స్మార్ట్ స్కూల్స్, పార్కుల పనులు వేగవంతం చేయండి

జి.వి.ఎం.సి.కి చెందిన చినవాల్తేరు ప్రాథమిక పాఠశాల, పెదజాలారిపేట మున్సిపల్ ప్రాథమిక పాఠశాల, కె.డి.పి.ఎం. ఉన్నత పాఠశాల, చినవాల్తేరు చిల్డ్రన్ పార్క్, చినవాల్తేరు కాలనీ పార్కులను కమిషనర్ హరినారాయణన్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని పరిశీలించారు. స్మార్ట్ సిటీ పనులను సత్వరం నిర్వహించాలని ఆదేశించారు. ప్రాథమిక పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ప్లే ఎక్విప్‌మెంట్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. అదేవిధంగా ఉన్నత పాఠశాలల్లో కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్ కోర్టుల ఏర్పాటుపై చర్చించారు. చినవాల్తేరు చిల్డ్రన్స్ పార్క్, చినవాల్తేరు కాలనీ పార్కు పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని పేర్కొన్నారు.

అనంతరం బీచ్‌లో వై.ఎం.సి.ఎ, ఎ.యు కన్వెన్షన్ సెంటర్, ఆర్.కె.బీచ్ లను సందర్శించి స్మార్ట్ పోల్స్ ఏర్పాటుపై చర్చించారు.

పర్యటనలో అయికాం డైరెక్టర్ ప్రభు, ఎస్.ఇ వెంకటేశ్వరరావు, ఇ.ఇ. సుధాకర్, ఎ.ఇ. ఆనంద్, కాంట్రాక్టర్ ప్రతినిధులు పాల్గొన్నారు.



***GVMC commissioner Sri Harinarayanan reviewing on swacch survekshan 2018 guidelines***

## నగర ర్యాంకింగ్ కోసం స్వచ్ఛత యాప్ వినియోగించండి

**- కమిషనర్ హరినారాయణన్**

- ప్రజల అభిప్రాయాల్ని హెచ్.టి.టి.పి.ఎస్: www.swachhsarvekshan2018.org
- స్వఛ్ఛత్ యాప్ డౌన్‌లోడ్ చేయడం ద్వారా
- 1969 నెంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయడం ద్వారా
- ఒక్క నిమిషం కేటాయించండి - స్వచ్ఛత ర్యాంక్‌కు సహకరించండి

స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంక్‌ను భారతదేశంలో విశాఖ నగరం 2017లో 3వ ర్యాంక్ సాధించి అందరినీ ఆకట్టుకోవడం ప్రజల సహకారంతోనే సాధ్యపడినట్లు జివిఎంసి కమిషనర్ హరినారాయణన్ పిలుపునిచ్చారు. కేవలం ఒక్క నిమిషం కేటాయించి స్వఛ్ఛతపై వారి అభిప్రాయాలను మూడింటిలో ఏదో ఒక అంశంతో తెలియజేయడం వలన ర్యాంక్ ఆధారపడి ఉన్నట్లు అభిప్రాయపడ్డారు. హెచ్.టి.టి.పి.ఎస్://www.swachhsarvekshan2018.org ద్వారా గానీ, మీ సెల్ ఫోన్‌లో స్వచ్ఛత యాప్ డౌన్‌లోడ్ చేసుకోవడం ద్వారా గానీ, 1969 ఉచిత కాల్ నెంబర్‌కు ఫోన్ చేసి ప్రజలు వారి అభిప్రాయాలను తెలియజేయవచ్చునని పేర్కొన్నారు.

పై మూడు విధానాల్లో ఏదో ఒక్క విధానం ద్వారా మాత్రమే అభిప్రాయం తెలియజేయాలని కోరారు.

కావున ప్రజలు స్వచ్ఛతకు, ర్యాంక్‌కు సహకరించాలని పేర్కొన్నారు.



***GVMC Commissioner Participating Swatch Rally & Beach Cleaning Organized By AP Pollution Control Board.***

## అపార్ట్‌మెంట్ వాసులు తడి-పొడి చెత్తను వేర్వేరుగా నిల్వ చేసి అందజేయాలి

- కమిషనర్ హరినరాయణన్

- వేర్వేరుగా విభజించి అందజేయకపోతే చెత్తను తీసుకోరు
- తప్పనిసరిగా తడి-పొడి చెత్త వేరు చేయాలి
- సూచనలు పాటించని అపార్ట్‌మెంట్‌లకు నోటీసులిచ్చి వాటర్ కనెక్షన్ తొలగింపు
- 39వ వార్డు మురళీనగర్‌లో పర్యటన, పరిశీలన
- స్వచ్ఛ విశాఖకు అపార్ట్‌మెంట్ వాసుల సహకారం అవసరం
- డ్రెయిన్లు, రోడ్ మార్జిన్లు పరిశుభ్రం చేయండి
- రోడ్లపై చెత్త ఉంటే జరిమానా విధించండి

అపార్ట్‌మెంట్ వాసులు తడి-పొడి చెత్తను వేర్వేరుగా నిల్వ చేసి పారిశుధ్య కార్మికులకు అందజేయాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా నాలుగవ జోన్ 39వ వార్డులో మంగళవారం పర్యటించి పలుసూచనలు చేశారు. చెత్తను వేరు-వేరుగా విభజించి అందజేయకపోతే చెత్తను పారిశుధ్య కార్మికులు తీసుకోరని హెచ్చరించారు. తప్పనిసరిగా తడిచెత్తను-పొడిచెత్తను వేరుచేసి అపార్ట్‌మెంట్‌లో రెండు డబ్బాలలో వేసి ఉంచాలని పేర్కొన్నారు. ప్రజారోగ్య అధికారులు, సిబ్బంది సూచనలు పాటించని అపార్ట్‌మెంట్ వాసులకు నోటీసులు జారీ చేసి వాటర్ కనెక్షన్ తొలగించనున్నట్లు పేర్కొన్నారు. అమ్మాజీ రెసిడెన్సీ, క్రిష్ణప్రియ రెసిడెన్సీ, సంపత్ రెసిడెన్సీ, వైనతేయ రెసిడెన్సీ, సాగ ఆక్సిజన్ అపార్ట్‌మెంట్లలో తడి-పొడి చెత్త విభజనను పరిశీలించారు.

వైనతేయ అపార్ట్‌మెంట్ సక్రమంగా తడిచెత్త, పొడి చెత్తను విభజించి అందజేయడం, నిల్వ చేయడం పట్ల అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో 4000 అపార్ట్‌మెంట్స్ ఉన్నాయని వారందరూ సెగ్రిగేషన్ ఎట్ సోర్స్ (చెత్త ఉత్పత్తియిన చోటే) విభజించి అందించాలని పిలుపునిచ్చారు.

స్వచ్ఛ సర్వేక్షన్ 2018 నిబంధనలు అన్నింటిని సక్రమంగా అమలుచేస్తున్నామని, ప్రజలు తడి-పొడి చెత్తను సక్రమంగా విభజించితే స్వచ్ఛత ర్యాంక్‌కు దోహదపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

తొలుత 39వ వార్డు కార్యాలయం సందర్శించి బయోమెట్రిక్, హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం రహదారులు, రోడ్ మార్జిన్లు, కాలువలు పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు.

అనంతరం జాతీయ రహదారిలో గ్రీన్ బెల్టు తొలగించి సన్‌మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆక్రమించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసి గ్రీన్ బెల్టును యధావిధంగా పునరుద్ధరించాలని ఆదేశించారు.

పర్యటనలో జోనల్ కమిషనర్ యస్ రమణమూర్తి, ఏ.యం.ఓ.హెచ్ డా.మురళీమోహన్, ఏసిపి రాజేశ్వరరావు, శానిటరీ సూపర్‌వైజర్ రాంబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

పత్రికా ప్రకటన

# నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణ-ఉపాధి అవకాశం

– యు.సి.డి. ప్రాజెక్టు డైరెక్టర్ డి.శ్రీనివాసన్

- **10వ తరగతి 18–35 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలి.**
- **90 రోజుల పాటు డేటా ప్రో ద్వారా శిక్షణ**
- **హార్డ్‌వేర్–నెట్ వర్కింగ్, కస్టమర్ రిలేషన్ మరియు సేల్స్, వెబ్ డిజైనింగ్**

జివిఎంసి పరిధిలో చదువుతున్న నిరుద్యోగ యువతీ, యువకులకు వివిధ రంగాలలో శిక్షణ నిచ్చి అయా రంగాలలోని ప్రవేటు సంస్థలలో ఉపాధి కల్పించనున్నట్లుగా యుసిడి ప్రాజెక్టు డైరెక్టర్ డి. శ్రీనివాసన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 10 తరగతి పాసై, 18–35 సంవత్సరాల వయసు కలిగిన వారు శిక్షణకు అర్హులు. హార్డ్‌వేర్–నెట్ వర్కింగ్, కస్టమర్ రిలేషన్ మరియు సేల్స్, వెబ్ డిజైనింగ్‌లో డేటాప్రో సంస్థ ద్వారా 90 రోజుల పాటు శిక్షణ నిస్తారు. ఆసక్తి గల అభ్యర్థులు ద్వారకా నగర్ మూడవ లైన్ వద్ద శిక్షణ కోసం చైతన్య –8019553777/ 8019553777 మొబైల్‌కు, కస్టమర్ రిలేషన్ మరియు సేల్స్‌లో శిక్షణ కోసం ద్వారకా నగర్ మూడవలైన్ చైతన్యను సంప్రదించాలని కోరారు. వెబ్ డిజైనింగ్‌లో శిక్షణ పొందగోరు అభ్యర్థులు డేటాప్రో, యం.వి.పి డబుల్ రోడ్, శివరామ స్వీట్స్ ఎదురుగా– మనోజ్–8184880729/ 8184880729 ఫోన్‌కు సంప్రదించాలని పేర్కొన్నారు.

కావున నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# బడ్జెట్ ప్రతిపాదనలను సమీక్షించిన ప్రత్యేక అధికారి

## - కమిషనర్ హరినారాయణన్

జి.వి.ఎం.సి.కి చెందిన **2018-19** సంవత్సరానికి ప్రతిపాదిత బడ్జెట్‌ను జిల్లా కలెక్టర్ & ప్రత్యేక అధికారి ప్రవీణ్ కుమార్ శనివారం సమీక్షించినట్లు కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. బడ్జెట్‌ను అంచనాలకు తగ్గట్టుగా రూపొందించాలని, పార్కుల అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం కమాండ్ & కంట్రోల్ సెంటర్‌ను సందర్శించారు. కమాండ్ & కంట్రోల్ సెంటర్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

సమీక్ష సమావేశంలో కమిషనర్ హరినారాయణన్, ఏడిసీలు జి.వి.ఎస్.మూర్తి, సకలా రెడ్డి, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్, అందరు విభాగాధిపతులు, ఇంజినీరింగ్ అధికారులు, జోనల్ అధికారులు పాల్గొన్నారు. ప్రతిపాదిత బడ్జెట్ వివరాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఎ.డి.సి. (ఫైనాన్స్) ఎస్.ఎస్.వర్మ వివరించారు.



***Swachh Visakha Ambassadors awareness activity at Symbiosis Technologies,Hill-2 IT Park,Rushikonda***

# నేటినుంచి (27) ఫిబ్రవరి 27 వరకు వాహనాల క్రమబద్ధీకరణ

**- డి.ఇ.రమేష్**

జి.వి.ఎం.సి మూడవ జోన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులలో భాగంగా రైల్వే డి.ఆర్.ఎం కార్యాలయం వెనుక గల సౌత్ జైల్ రోడ్డు అల్లిపురం కూడలిలో శిథిలావస్థలో ఉన్న మదుము నిర్మాణము పనులు చేపట్టినందున రహదారిలో వాహనముల రాకపోకలు నేటినుంచి అనగా జనవరి **27**వ తేదీ నుంచి ఫిబ్రవరి **27**వ తేదీ వరకు నెల రోజులపాటు తాత్కాలికంగా క్రమబద్ధీకరించటానికి నిర్ణయించడమైనది. పోలీస్ వారి నుండి అనుమతి కూడా పొందినట్లు వివరించారు.

కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి జి.వి.ఎం.సి.కై సహకరించవలసిందిగా ఆ ప్రకటనలో డి.ఇ. రమేష్ విజ్ఞప్తి చేశారు.









GVMC Special Officer Sri Pravinkumar & Commissioner Sri M Harinarayanan participating in GVMC Pulse polio program.



***GVMC Commissioner Sri HariNarayanan and all the officers offering floral tribute to Gandhiji.***

## అర్హులైన వారందరికి పింఛన్లు

- రాష్ట్రమానవవనరులశాఖమాత్యులు గంటా శ్రీనివాసరావు

- రైతు రుణమాఫీకి 24,500 కోట్లు
- నగరంలో 51 వేలమందికి పట్టాల పంపిణీ
- అభివృద్ధి-సంక్షేమానికి ప్రాధాన్యత
- సంక్షేమ పథకాలు అందని కుటుంబాన్ని చూపగలరా

- అర్హులైన వారందరికి పింఛన్లుతోబాటు అన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అందజేయనున్నట్లు రాష్ట్రంలోని అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయనున్నట్లు రాష్ట్ర మానవవనరులు, విద్యాశాఖమాత్యులు గంటాశ్రీనివాసరావు పేర్కొన్నారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం, నాలుగవ జోన్‌కు చెందిన 35,36,37 వార్డులకు చెందిన జన్మభూమి -మావూరు కార్యక్రమాన్ని డి.ఎల్.బి గ్రౌండ్స్‌లో శనివారం ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యల పరిష్కారానికి జన్మభూమి - మావూరు కార్యక్రమం దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. అసంబద్ధమైన రాష్ట్ర విభజన నవ్యాంధ్రప్రదేశ్ నష్టి విరించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని 24,500 కోట్ల రూపాయలతో రైతు ఋణమాఫీ చేసినట్లు వివరించారు. నగరంలో ఎన్నాళ్ళు గానో పెండింగ్‌లో నున్న 51 వేలమందికి పట్టాలను పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి-సంక్షేమాలకు సమాన ప్రాధాన్యతనిస్తోందని అభివర్ణించారు. రాష్ట్రంలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందని కుటుంబాన్ని చూపగలరా అని పేర్కొన్నారు.

Please Send Us Your Valuable Feedback to itadmn.gvmc@gov.in